## ఆర్‌యూబీ పనులు వేగవంతం చేయాలి..

### జడ్చర్ల గాంధీ చౌరస్తా వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి పనుల పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** జడ్చర్ల గాంధీ చౌరస్తా వద్ద కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం మున్సిపల్, ఆర్అండ్ బీ,రైల్వే కాంట్రాక్టర్ అధికారులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులును సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో పనులు వేగంగా పూర్తి వినియోగంలోకి తేవాలన్నారు. రైల్వే గేట్ మూసివేసినందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనంతరం బ్రిడ్జి నమూనాను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, కౌన్సిలర్లు నందకిషోర్‌గౌడ్, రమేశ్, నాయకులు పాలాది రామ్మోహన్, నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, బోరవెల్లి సాయిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



బ్రిడ్జి నమూనా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## నిబంధనల మేరకే విక్రయించాలి..

### ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ జి. రవినాయక్



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకే ఎరువులు, పురుగు మందులను అమ్మాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రైవేట్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ ఎరువుల దుకాణానికి వచ్చిన ఎరువులు, అమ్మిన ఎరువులు, స్టాక్ నిల్వలను పరిశీలించారు. యూరియా, డిఎపి, ఎమ్ఓపి, కాంప్లెక్స్ ఎరువులు, ఎన్ని బస్తాలు వచ్చాయని? రైతులకు వేటి ఆధారంగా ఎరువులు ఇస్తారని? దుకాణదారును ప్రశ్నించారు. మంగళవారం దుకాణానికి వచ్చిన స్టాకు, అమ్మకాలను పరిశీలించారు. అంతేకాక గోడౌన్‌లో నిల్వ ఉన్న ఎరువులను సైతం ఆయన లెక్కించారు. యూరియా, ఇఫ్కో, పొటాష్, ఎరువులు, ఈపాస్ ప్రకారం అంతేకాక గోడౌన్‌లో ఉన్న బ్యాలెన్స్ సరిపోవాలని, లేనట్లయితే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎరువుల అమ్మకాలు జరపాలని, ఎవరైనా ఎరువులు బ్లాక్‌లో అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయశాఖ అధికారి శ్యామ్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## త్వరలో జాతీయస్థాయి క్రీడలు..!

**అంతర్జాతీయ స్థాయి**
**వసతులతో ఇండోర్ స్టేడియం..**
**వాలీబాల్ అకాడమి కోసం**
**క్రీడాకారులకు హాస్టల్ సౌకర్యం..**
**రూ.3కోట్లతో సర్వాంగ సుందరంగా జంక్షన్లు...**
**రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలు**
**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ ఆవరణలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంలో త్వరలో జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో అంతర్జాతీయ స్థాయి వసతులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం పనులను మంగళవారం మంత్రి పరిశీలించారు. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. వాలీబాల్ అకాడమి కోసం క్రీడాకారులకు అవసరమైన హాస్టల్ సౌకర్యాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. 400ల మీటర్ల 8 లైన్ల సింథటిక్ ట్రాక్ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. క్రీడాకారుల స్వర్గధామంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ నరెందర్‌రెడ్డి అన్నారు.

**సర్వాంగ సుందరంగా జంక్షన్లు...**

మహబూబ్‌నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అద్భుతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్ణంలో విశాలమైన రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ మీడియన్, గ్రీనరీ, సెంట్రల్ లైటింగ్ తదితర పనులను పెద్ద ఎత్తున చేపట్టినట్లు వెల్లడించారు. పట్టణంలో వివిధ జంక్షన్లలో రూ. 3 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టగా మంగళవారం ఆయన పలుచోట్ల పరిశీలించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా భూత్పూర్ రోడ్డులో ఏర్పాటు చేసిన అర్బన్ కాన్సెప్ట్, పాలకొండ బైపాస్ ప్రారంభంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ పౌంటెన్, పిస్తా హౌస్ సమీపంలో తీర్చిదిద్దిన తల్లిబిడ్డ, అప్పన్నపల్లి వద్ద బట్టర్‌ప్లై, ఫ్లయింగ్ ట్రీ కాన్సెప్ట్ జంక్షన్ల సుందరీకరణ పనులు తుది దశకు చేరుకోగా మంగళవారం మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ వాటిని పరిశీలించారు. పట్టణ వాసులకు ఆహ్లాదం పంచేలా సాధ్యమైనంత త్వరగా వీటిని ప్రారంభిస్తామని తెలిపారు. పట్టణంలో 18 జంక్షన్లను రూ. 3 కోట్లతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా అందమైన పెద్ద పెద్ద మొక్కలను కూడా నాటి పచ్చదనాన్ని పెంచుతున్నామన్నారు. విశాలమైన రోడ్లు, అందమైన జంక్షన్లు, వివిధ రకాల మొక్కలు, సెంట్రల్ లైటంగ్‌తో పట్టణంలోని రోడ్లు అందంగా ముస్తాబవుతున్నాయని మంత్రి తెలిపారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.



బైపాస్ జంక్షన్ వద్ద పరిశీలిస్తున్న మంత్రి



ఇండోర్ స్టేడియాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పేదల సొంత ఇంటికల నెరవేరుతుంది..

### పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**గండీడ్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఇల్లులేని పేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృషితో పేదల సొంత ఇంటికల నెరవేరుతుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గండీడ్ మండల గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఇల్లులేని నిరుపేదలు ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని మొదటి విడతలో గృహలక్ష్మి పథకంలో లబ్ధి పొందని వారికి రెండో విడతలో ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు , బిసి బంధు, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు, రైతు బంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో పేదలకు భరోసానిస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అన్నారు. రాన్ను ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్ పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ గిరమోని లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ పార్టీ గండీడ్ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, నాయకులు రాంచంద్రారెడ్డి, రమేష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఓటర్ల ఫారాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మంగళవారం నారాయణపేట ఆర్డీఓ కార్యాలయంలో సందర్శించిన జిల్లా కలెక్టర్ ఫారం6 ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్ లైన్‌లో పొందుపరచాలని ఆదేశించారు. మంగళవా రం చివరి రోజు ఉన్నందున ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫారములు అన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. డబుల్ ఎంట్రీ ఉంటే ఒకసారి చెక్ చేసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, తహసిల్దార్ రాణాప్రతాప్, ఎలక్ట్రోరాల్ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి కావడమే కాకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందించడానికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో డివిజనల్ స్థాయి టాస్కోఫ్సోర్స్ బృందం తో కలెక్టర్ భూసేకరణ,భునిర్వసితులకు పరిహారం,పునహారం,పునరావాసంపై సమీక్ష నిర్వహించారు.వనపర్తిజిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ఇరిగేషన్,రాజీవ్ భీమా ఎత్తిపోతల రిజర్వాయర్,డిస్ట్రిబ్యూటరి కెనాల్ సర్వే,భూసేకరణ పై డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూట్రి కెనాల్ నిర్మాణం పూర్తి అయితే నే రైతులకు సాగునీరు అందుతుందని అందువల్ల సర్వే తో పాటు అవార్డులు పాస్ చేసి భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం అందించే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకోసం ఒక ముందస్తు కార్యచరణ రూపొందించుకోవాలని ఏరోజు ఎవరు ఎక్కడ సర్వే చేయనున్నారు.ఏ పని పూర్తి చేయనున్నారు అనేది నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కలెక్టర్ భూ సేకరణ విభాగం తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్ కలిసి సంయుక్తంగా పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.బుద్దారం,ఘనపూర్‌కు సంబంధించిన డీ7,డీ8 పై ప్రత్యేక దృష్టి సారించాలి ఇరిగేషన్ డి.ఈలు,సర్వేయర్లను ఆదేశించారు.అవార్డ్స్ పాస్ అయిన వాటిపై ఎప్పటికప్పుడు రికన్సిలేశన్ చేసుకోవాలని సూచించారు.వచ్చే వారం రోజుల్లో కనీసం ఒక ప్రాజెక్టు భూసేకరణ పనులు పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా భూసేకరణ అనేది నియమ నిబంధనల మేరకు చేపట్టడం జరుగుతుందని,రైతులు సైతం పెద్ద మనసుతో అర్థం చేసుకొని అధికారులకు సహకరించాలని కలెక్టర్ రైతులను కోరారు.అనంతరం కనాయపల్లి,కాంచేరువు పునరావాస కేంద్రాల స్థితిగతుల పై సమీక్ష నిర్వహించారు.సాధ్యమైనంత త్వరగా అర్హులైన వారందరికీ పునరావాస కేంద్రాల్లో ప్లాట్లు కేటాయించటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఇరిగేషన్ ఈ.ఈ.పి.మధుసూధన్ రావు,డి.ఈ వెంకటరమణ దేవి,డి.ఈ లు అబ్దుల్ గఫార్,నరేందర్ రెడ్డి,కిరణ్ కుమార్ ఎ,ఈలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాల్లో రాష్ట్రం ముందంజ..!

### - కేసీఆర్ కుటుంబానికే కీలక మంత్రి పదవులు - ఉత్తరాఖండ్ సీఎల్పీ నేత యశ్పాల్‌ఆర్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**అభివృద్ధి సంక్షేమం కోసం గతంలో సోనియాగాంధీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కుటుంబంలోని వ్యక్తులకే కీలక మంత్రి పదవులను కట్టబెట్టి మాఫియా రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకులు, ఉత్తరాఖండ్ సీఎల్పీ నేత యశ్పాల్ ఆర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2 పర్యాయాలు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, అధికారంలోకి వచ్చాక వివిధ రకాల మాఫియాలను ప్రొత్సహిస్తూ అక్రమంగా సొమ్ము గడించారని, రాబోవు ఎన్నికల్లో వారిని గద్దె దించేందుకు ప్రజలంతా ఏకం కావాలని ఆయ న కోరారు. సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులు 11 రకాల మంత్రి బాధ్యతలను చేపడుతున్నారని, పోలీస్, రెవెన్యూ శాఖలను ప్రభుత్వం తమ గుప్పిట్లో ఉంచుకొని ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజాధానాన్ని దోచుకుంటూ ప్రశ్నించేవారిని అణిచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించే సందర్భంలో మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రం 9 సంవత్సరాల పాలనలో 5 లక్షల కోట్లు అప్పులు చేయడం జరిగిందని, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. ప్రజల సంక్షేమానికి పారదర్శకంగా ఉండేందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీఐ చట్టాన్ని ప్రవేశపెడితే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో దానిని నిర్వీర్యం చేసిందని, ఎవరు సమాచారం అడిగిన ఇవ్వడం లేదన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు దోచుకోవడం దాచుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతుల మధ్య భూ సమస్యలు సృష్టించి అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు,ఎస్సీలకు, ఎస్టీలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు భూ పంపిణీ ఇందిరమ్మ ఇండ్లను అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని ఆరోపించారు.

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువనేత నాగం శశిధర్‌రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు రాజేష్‌రెడ్డి, పీసీసీ సభ్యులు బాలగౌడ్, కో ఆర్డినేటర్ కార్తీక్, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయ కులు హబీబ్, కోటయ్య, లక్ష్మయ్య, మిద్దె రాములు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బంగారి పర్వతాలు, అహ్మెద్, చంటి, సత్యంతో పాటు వివి ధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఉత్తరాఖండ్ సీఎల్పీ నేత యశ్పాల్ ఆర్య



కాంగ్రెస్ గ్యారంటీ కార్డు హామీ పత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## జర్నలిస్టులకు అండగా ఉంటా..

### గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జర్నలిస్టులు

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పాటైన జోగులాంబ గద్వాల జిల్లా వర్కింగ్ జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలబొకే, జ్ఞాపికతో సన్మానించారు. ఈసందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను తీర్చాలని కోరడం జరిగింది. జర్నలిస్టుల పట్ల ఎప్పటికి సానుకూలంగా స్పందించి వారి సమస్యల పట్ల అండగా ఉంటూ ఎప్పటికప్పుడు ఖచ్చితంగా స్పందిస్తానన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలైన జర్నలిస్టులు నాలోగు స్తంభంఅని మీరంతా కూడా ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి తీర్చాలని కోరారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా వర్కింగ్ జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ కమిటి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాసనసభలో మహిళలకు 10శాతం రిజర్వేషన్ కల్పించలేదు..

**దమ్మున్న నేత ప్రధాని నరెంద్రమోడీ**
**ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శం**
**బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు 10శాతం రిజర్వేషన్**
**కూడా అవకాశం కల్పించలేదు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. పద్మజారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు19 ప్రభాతవార్త :** చట్ట సభలలో మహిళలకు తమ సమస్యలను, హక్కులను సాధించుకునేందుకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి భారత ప్రధాని నరెంద్రమోడీ ఒక గట్స్ ఉన్న నాయకుడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. పద్మజారెడ్డి అన్నారు. మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ప్రధాని నరెంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పద్మజారెడ్డి మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ తీసుకువచ్చిన మహిళా బిల్లును గతంలో కాంగ్రెస్, మిగతా పార్టీల నాయకులు బిల్లు పత్రాలను పార్లమెంటులోనే చింపి అడ్డుకున్న సంఘటనలు మర్చిపోలేమన్నారు. కొందరు ఓట్లకోసం తాము పోరాటం చేస్తే వచ్చిందని ప్రజల్లో సానుభూతి పొంది ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. భారత ప్రధానమంత్రి నరెంద్రమోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అనేక బిల్లులను తొమ్మిదేళ్ల కాలంలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగిందన్నారు.నరెంద్రమోడీ నాయకత్వంలో జటిలమైన జమ్మూ కాశ్మీర్‌లోని 370 ఆర్టికల్ రద్దు, రామజన్మభూమిలో రామమందిరం నిర్మాణం,ముస్లిం మహిళల త్రిబుల్ తలాక్ బిల్లు లాంటివి అనేక కీలక బిల్లులు తీసుకువచ్చి వాటిని అమలు పరచడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలలో చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లేదని అన్నారు. ఇది భారతదేశంలోని మహిళల విజయంగా భావించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మహిళలకు 10 శాతం రిజర్వేషన్ కూడా కల్పించలేదని బిజెపి మహిళా నాయకురాలు బాలా త్రిపురసుందరి అన్నారు. మంగళవారం పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ప్రధాని నరెంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ప్రధాని నరెంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ పోరాటం వల్ల నేడు మహిళా బిల్లు పార్లమెంటులో పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి కూతురు చెప్పుకోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పి. సత్యం, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, మహిళా నాయకురాలు జయశ్రీ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, యాదమ్మ, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితిరెడ్డి, లక్ష్మి, విజయలక్ష్మి, బాలేశ్వరి, రాణి, అక్షిత, ఉడుత నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మజారెడ్డి

## డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణానికి స్థల పరిశీలన..



స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే ఆల

**చిన్నచింతకుంట, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లనిర్మాణం కోసం సంబంధిత అధికారులతో కలిసి జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి సర్వే నిర్వహించి స్థల పరిశీలన చేశారు. వజీర్‌బాబు, యా కోబు, తహసిల్దార్ కృష్ణయ్య, పిఆర్ఏఈ కురుమూర్తి, ఆర్ఐ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# కొలువుదీరిన బొజ్జగణపయ్యలు



జడ్చర్లలో శ్రీసత్యనారాయణ స్వామి కాలనిలో ప్రతిష్ఠించిన గణనాథుడు



వినాయకుడిని దర్శించుకుంటున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్









**భూత్పూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** విభిన్న రూపాలలో రూపొందిన బొజ్జగణపయ్యలు సోమవారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు.ఊరూరా బొజ్జగణపయ్య లు తనివి తీరా కొలువుదీరారు.కాలుష్య నివారణ కోసం చాలా మంది మట్టి వినాయక విగ్రహాలనుఆయా ఆలయాల వద్దప్రత్యేక పూజలు నిర్వహించా రు.భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీఅంజనేయ స్వామి దేవాల యంలో గ్రామ యువజనులు, భక్త మండలి సభ్యులు ప్రతిష్టించిన వినా యక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలో నాల్గోవార్డు హరిజన వాడలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులువినాయక విగ్రహాన్ని ప్రత్యే క పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మ న్‌తో పాటు నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డంయాదయ్య, గడ్డంప్రేమ్, బోరింగ్ నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు,గడ్డం రాములు, మండి ఆటో వెంకటయ్య,మాలవెంకటేష్,దొబ్బలి శ్రీశైలంతో పాటు అంజ నేయభజన మండలి సభ్యులు కృష్ణయ్యగౌడ్, గొడుగు మూర్తి,చీపుర్ల సాయిలు, రామ స్వామి, చీపుర్ల శ్రీకాంత్, బజార్ పరుశురాం,శ్యాంసుందరాచారి,గొడుగు శివశంకర్,గొల్ల వెంకట్‌నారాయణ,పుచ్చకుంట్ల నర్సింహులు, సత్తూర్ సత్య య్యగౌడ్,మాల వెంకటేష్, గొల్లరామ స్వామి తదితరుల పాల్గొన్నారు.

**జడ్చర్లలో:** జడ్చర్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా గణనాథుడి వేడుకలు నిర్వహించారు.జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీసత్యనారాయణస్వామి కాలనిలో శ్రీసత్యనారాయణ దేవాల యం పక్కన యువకులు, పిల్లలు, కాలని వారు ప్రతిష్టించిన వినాయక విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తూరు సుధాకర్‌గౌడ్,సత్తూరు ప్రభాకర్‌గౌడ్, సత్తూరు రమేష్‌గౌడ్, ఇట్టే రాఘవెం దర్‌గౌడ్,వెకట్‌రెడ్డి, పాండుగౌడ్, బాలు,ఎస్.నవిన్, ఇ.ప్రణీత్, ఇ.విని లోహిత్,సాయి, కాలని వారు,మహిళలు తదితరుల పాల్గొన్నారు.

**దేవరకద్ర,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:**దేవరకద్ర మండ లంలోని ఆయా గ్రామాలలో సోమవారం రాత్రి గణనా థులు కొలువుదీరారు. ప్రతి ఏడాది వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిసా్తరు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతి ష్టించి పూజలు నిర్వహించారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్టి ంచి పూజలు నిర్వహించారు. అలాగే శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్తానంలో కూడ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి మూల విగ్రహాన్ని అలంక రించారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం పూజారి హరి శంకరశర్మ,చైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోస్ట్‌ఆఫీస్ దగ్గర, తీగలపల్లకట్ట, దళిత వాడ,అంజనేయస్వామి,కొత్తబస్టాండు, తాయమ్మ వాడ,రైలే ్వస్టేషన్ తదతర ప్రాంతాలలో కూడ వినాయక ప్రతిస్థాపన కార్యక్రమాలను నిర్వహించి పూజలు నిర్వహించారు.అలాగే మండలంలోని ఆయా గ్రామాలతో కూడ వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.దీంతో ఆయా గ్రామాలలో ఆధ్యాత్మికశోభ ఉట్టిపడింది.ఈ సందర్భంగా ఆయా మండ పాలను పోటాపోటీగా అలంకరించారు.

**మూసాపేట, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా గణనాథుడి వేడుకలు నిర్వ హించారు. ఆయా గ్రామాల్లో గణనాథుడి మండపాల దగ్గర మామిడి ఆకు తోరణాలతో వివిద రకాల పూలతో మండపాలను అలంకరించి మండపాల దగ్గర వినాయకుడి విగ్రహా లను ఏర్పాటు చేశారు. వినాయ కుడికి ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్ళ పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. కార్యక్ర మంలో ఆయా గ్రామాల ప్రజలు భక్తులు తది తరులు పాల్గొన్నారు.

**వనపర్తి క్రైం, సెప్టెంబర్19,ప్రభాతవార్త:** వినాయక చవితిని పురస్కరించు కుని జిల్లా వ్యాప్తంగా భక్తులు గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని హన్ మాన్ టేకిడిలో బాలహన్ మాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని మంగళవారం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వంగురూ ప్రమోద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.30వ వార్డులోని జంగిడి పురంలో ప్రతిష్టి ంచిన గణనాథుడిని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్ దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్. పుర వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్లు బండారు కృష్ణ,కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్,కురుమన్న,రఘునాథ్ రెడ్డి,మద్దిలేటి,మధుసూధన్ రావు, సుధాకర్,ప్రేమలత,మంజుల, రాజ్య లక్ష్మి,అనురాధ,కవిత,తెరాస నేతలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

**పానగల్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద వినాయకుని ప్రాంగణంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం వినాయక ప్రతిష్ఠ జరిగింది.ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ప్రతిష్టించారు కాదా మండల పార్టీ అధ్యక్షులు రాము యాదవ్ తో పాటు గ్రామ ముఖ్య నాయకులు వినాయక ఉత్సవాలకు ఆర్థిక సహ కారం అందజేశారు.ప్రతి రోజు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామస్తులు ముఖ్య నాయకులు సహకరించాల్సిందిగా వారు కోరారు.

**ఉప్పునుంతల,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో ప్రధాన వీధులలో గణనాథుల మంటపాలను అలంకరించి భారీగా గణనాథులను ప్రతిష్టించారు. అనంతరం పూజలు జరిపారు. మం డల కేంద్రమైన ఉప్పునుంతలలో కోట బురుజు వద్ద, రెడ్డి అసోసియేన్, వినాయకుని గుడివద్ద, బిసి కాలనీతోపాటు పలు కాలనీలో గణనాథులను భారీ ఎత్తున ప్రతిష్టించారు. అనంతరం పూజలు జరిపారు. రెండో రోజైన మంగళవారం రాత్రి గణనాథుల వద్ద పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

**ధరూర్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాలొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి పండగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రజలందరికి వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలం దరు భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండ పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, ఎంపిటిసి దౌలన్న, మల్దకల్ మండల సర్పం చ్‌లు సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిఆర్ శ్రీధర్, నరసింహారెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, రంగన్న, యూత్ ప్రధాన కార్యదర్శి ఎస్.సంజీవ్ స్మాల్, సీతారాములు, వార్డు మెంబర్ భాస్కర్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడురవి,నరేష్‌గౌడ్,బాలరాజునాయుడు, శ్రీనివాసు లు,రాములు,దుబ్బన్న,లాజర్,రమేష్,ఈదన్న,గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కోటబురుజు వద్ద వెలసిన గణనాథుడు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



గణనాథుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## ఆశా కార్యకర్తల సమ్మె నోటీస్ అందజేత



**కల్వకుర్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. తోట పల్లి పీహెచ్‌సీ మెడికల్ అధికారికి ఆశా కార్యకర్తల సమ్మె నోటీసును మంగ ళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 24వేల గౌరవ వేతనం అందించాలని, పారితోషికం లేని పనులు చేయించారని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెడింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమండ్ చేశారు. గత నెల రోజు లుగా కలెక్టర్ కార్యాలయం ముందు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసిన ఫలిం లేకపోయిందని, చలో హైదరాబాద్ కార్యక్ర మం చేపడితే ఎక్కడికక్కడ పోలీసులను పెట్టి అరెస్టులు చేయిస్తున్నారని తెలిపారు.అందుకే నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశాలు ప్రభావతి, సుభద్ర, మంజుల, జాహేద, నిర్మలతదితరులు ఉన్నారు.

## అత్యున్నతమైన దానం.. రక్తదానం

-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ సుధాకర్‌లాల్



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సి పాలిటి పరిధిలోని దేశీటిక్యాల వార్డు పరిధిలో వినాయక మండపం దగ్గర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ సుధాకర్‌లాల్, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ జనరల్ సెక్రటరీ మదన్‌మోహన్‌రావులు ప్రారం భించారు. ఈ సందర్భంగా సుధాకర్‌లాల్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువతీ, యువకులు అందరు అభినందనీయులన్నారు. సమాజంలో అత్యున్నతమైన దానం రక్తదానమని, ప్రతి ఒక్కరు ఖచ్చితంగా రక్తదానం చేయాలని, రక్తం బయట ఎక్కడ కొనలేరు కాబట్టి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతతో ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున యువత ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం కొరత లేకుండా చేయాలన్నారు. ఒక్కరు రక్తం దానం చేయడం ద్వారా 5గురికి ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరి మదన్‌మోహన్‌రావు, వైద్యాధికా రులు నవీద్, సెక్రటరి సి.రమేష్‌రెడ్డి, డి.కుమార్, కృష్ణరావు, యూత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి జ్యోతి రమణ

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** జనాభాలో సగభాగం ఉన్న మహి ళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వటం వల్ల మహిళలకు అనుకూల చట్టాలు వచ్చి న్యాయం జరుగుతుందని భారత జాతీ య మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు,కేతే పల్లి గ్రామ మాజీ సర్పంచు కళావతమ్మ పేర్కొన్నారు. గతంలోనూ రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందగా లోకసభలో తిరస్కరించారని గుర్తు చేశారు.ప్రస్తుతం కేంద్ర మంత్రి వర్గం బిల్లును ఆమో దించటం హర్షనీ యమన్నారు.లోక్ సభలో బిల్లు ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

**దేశ మహిళాలోకం గర్వింపదగిని రోజు..** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం పొందడంతో దేశ మహిళలోకం గర్వింపదగిన రోజని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ నారాయణదాసు జ్యోతి రమణ హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం కోసం కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి మహిళలు ఋణ పడి ఉంటారని పేర్కొ న్నారు.ప్రపంచంలోనే భారత దేశాన్ని మహోన్నతమైన స్థానంలో ఉంచడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కింది ఘనతాని కీర్తించారు.

## వాల్మీకి బోయలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి



**అమరచింత,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాల్మీకి బోయలకు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అమరచింత మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ అనురాధకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వాల్మీకి సంఘం పథకాలు అమలు చేస్తున్న వెనుకబడిన వాల్మీకి బోయ లు సంక్షేమ పథకాల పొందడం లేదని వారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు,అలాగే కేంద్ర ప్రభుత్వ పార్లమెంటు సమావేశాలలో ఎస్టీ బిల్లును ప్రవేశపెట్టి వాల్మీకి బోయల ఎస్ టి బిల్లును ఆమోదించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వాల్మీకి బోయల చిరకాల వాంఛ ఎస్ టి బిల్లు సాధనకై పోరాడిన వాల్మీకుల నాయకుల పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిచో వాల్మీకి బోయల ఆధ్వర్యంలో ఆందో ళన సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సం ఘం నాయకులు ఎంఆంజనేయులు,వాల్మీకి యూత్ కమిటీ కార్యదర్శి కడి యాల యాదగిరి,వాల్మీకి యూత్ ప్రచార కార్యదర్శి చిన్న,మోహన్,శంకర్ లింగం,భీమన్న,రవి,శ్రీను,హమాలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను పర్యవేక్షించిన వైద్య బృందం

**పానగల్,సెప్టెంబర్19,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం పర్యవేక్షించారు సీజనల్ వ్యాధుల పట్ల పారిశుద్యం వారికి అవగాహన కల్పిం చారు.విద్యార్థులు సుచి శుభ్రత పాటించాలని చెత్తాచెదారం లేకుండా పరిస రాలను శుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని దీంతో అంటువ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాలు చుట్టూ దోమల మందులు పిచికారి చేయించారు.ఈ కార్యక్ర మంలో బి.రామయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,శ్రీనివాస్ కొండ ఆరోగ్య విస్తరణాధికారి,హెల్త్ అసిస్టెంటు గంధం రాజు సతీష్ కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ హేమలత పాఠశాలల ఆరోగ్య కార్యకర్త చిన్నమ్మ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గణనాథుడి పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతి ష్టించిన గణనాథుల వద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీ పాండురంగనాయక దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహా సభ నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కృష్ణారెడ్డి, కిషన్ రావు, సుధాకర్‌రెడ్డి, చెన్నయ్యచారి, శ్రీనివాసాచారి, జంగాచారి, రాఘవులు, గోపాల్, వీరారెడ్డి, రంగారావు, అరుణమ్మ, రాజేష్, రఘు, మహిళా భక్తులు తదితరులు ఉన్నారు.



**ఇటిక్యాల,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను పురస్క రించుకుని మండల పరిధిలోని వాడవాడలో యువకులు, గ్రామ పెద్దల సహ కారాలతో సోమవారం గణనాథులు పూజకు కొలువుదీరాయి. ఈ సంద ర్భంగా ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి కొండపేట, యాక్తాపురం, కొండేరు గ్రామా లలో పూజకు కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో వాడవాడలో యువత గణనాథులను మండ పాలలో ఏర్పాటు చేశారు. పూజకు కొలువుదీరిన గణనాథులను భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి 3,5,7,9,11 రోజులలో బీచుపల్లి కృష్ణానది గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, వీరన్న,బొట్టు ఈరన్న, ఉప సర్పంచ్ సవరన్న, గ్రామప్రజలు, యువత పాల్గొన్నారు.

## పోచమ్మ దేవతను దర్శించుకున్న బిజెపి నాయకుడు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మరికల్ మండలం జిన్నారం గ్రామంలోని పోచమ్మ బోనాల పండగకు విచ్చేసి పోచమ్మ గుడిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మణివర్దన్, మసన్న, ఆంజనేయులు, శంకర్, వీరరాఘవరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రమేష్, కుమ్మరి రమేష్, రాంపూర్ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు వావిళ్ల నరేందర్‌రెడ్డి, మంతన్‌గోడ్ మత్య సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.



# సవరణలు త్వరితగతిన పరిష్కరించాలి

### ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై కలెక్టర్ రవినాయక్ టెలికాన్ఫరెన్స్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సవరణలపై వచ్చిన ఫారాలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్‌తో ఓటరు జాబితా సవరణ సందర్భంగా వచ్చిన ఫారం 6,7,8 ఫారాల పరిశీలన, పరిష్కారం, ఓటరు జాబితాలో జనాభా నిష్పత్తి ప్రాతి పదికన మహిళా, పురుష ఓటర్ల వివరాలు తదితర అంశాలపై టెలికాన్ప రెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనాభాకు అనుగుణంగా స్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య ఉండాలని,అదేవిధంగా ఒక కుటుంబంలోని ఓటర్లందరు ఒకేపోలిం గ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాపై వచ్చిన ఫారాలపై విచారణ, అప్‌లోడింగ్ మంగళవారం నాటికి మొత్తం పూర్తి చేయాలని చెప్పారు. ఓటరు జాబితాలో 18,19 సంవత్సరాల వయస్సు ఉన్నవారు తప్పనిసరిగా ఓటరుగా నమో దయ్యేలా చూడాలని, పోలింగ్ కేంద్రం వారిగా, మండలాల వారిగా లింగ నిష్పత్తి, ఈపి రేషియో చూడాలని ఆయన ఆదేశించారు. జడ్చర్ల ఈఆర్ఓ, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, దేవరకద్ర ఈఆర్ఓ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మహబూబ్‌నగర్ ఆర్డీఓ మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఈఆర్ఓ అనిల్‌కుమార్, మండలాల తహసిల్దార్లు, ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**గండీడ్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** గండీడ్ మండలం మహబూబ్‌నర్ జిల్లాలో ఉండడం వల్ల నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతుందని గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గండీడ్ మండల కేంద్రంలో గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలని జెఏసి కమిటి ఆధ్వ ర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గండీడ్ మండం మహ బూబ్‌నగర్ జిల్లాలో ఉండం వల్ల జోగులాంబ జోన్‌లో విలీనం చేశారు. జోగులాంబ జోన్‌లో ఖాళీల సంఖ్య తక్కువగా ఉండడంతో నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు లేక నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన ఎస్ఐ ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఉమ్మడి గండీడ్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుపోయి ఉమ్మడి గండీడ్ మండల ప్రజల కోరిక మేరకు మండలాన్ని రెండు నెలల్లో వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు చొరవ తీసుకోవాలని లేదంటే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో,చార్మినార్ జోన్‌లోవిలీనం చేయడానికి తొలి సంతకం చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు. కార్యమ్రంలో జెఏసి అధ్యక్షులు జంగల్ల వెంకటయ్య, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రకళ, బిఆర్ఎస్ పార్టీ గండీడ్ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగల్ల వెంకటయ్య, మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెఎం నారాయణ, మండల బిజెపి పార్టీ అధ్య క్షులు ప్రభునాయక్, స్థానిక ఎంపిటిసి బాలయ్య, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, భగ వంతుగౌడ్, మాజీ ఎంపిటిసి సునిత, ఆశన్నగౌడ్, గిరమోని వెంకటయ్య, జెఏసి నాయకులు గాజుల రాములు, వెంకట్, మైపాల్‌గౌడ్, శ్రీను, రఘు, చెన్నకేశవులు,రాములు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి



**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** నారా యణపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి బదిలీల ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహిం చాలి డీఈఓను ఆదేశించారు. అనంతరం ఎస్సీ హాస్టల్లో సందర్శించిన కలెక్టర్ వంటగది, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. వంటగది హాస్టల్ ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని వంట నిర్వా హకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సిబ్బంది, అధికారులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న నూతన గృహనిర్మాణ పనులు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మాగనూరు మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో పుండికూర నర్సమ్మ, శివప్పలకు చెందిన నూతన ఇంటి నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి తమ ఫౌండేషన్ నుండి రూ. 85 వేలతో ఇంటి నిర్మాణం చేయిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ కులస్తులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. నూతన ఇంటి నిర్మాణం త్వరలో పూర్తవుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని 85 వేల రూపాయలతో అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బాధితులు వర్కటం జగన్నాథ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం..



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కలిపిస్తూ కేంద్రక్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి నందిమల్ల.శారదా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు స్థానిక సంస్థలలో, చట్టసభలలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి.తారకరామారావు రిజర్వేషన్లు కలిపించిన విధంగా ఈనాడు చట్టసభలలో 33 శాతం రిజర్వే షన్లు కలిపించడం పట్ల ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు అవకాశాలు కలిపిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, గతంలో ఉన్నత పదవులు నిర్వహించిన ఇందిరా గాంధీ, ప్రతిభాపాటిల్ వంటి మహిళా నాయకురాలు ఎందరో తమ ప్రతిభ చాటారనిఅన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలుపుతూ వెంటనే అమల్లోకి వచ్చేవిధంగా డిమాండ్ చేశారు.

## అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



9వ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు

**అమరచింత, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు కనీస వేతనం 26000 తో పాటు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నాగేంద్రమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు 9వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మ మాట్లాడుతూ, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆమె అన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలనిఆమె ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుకలత, లక్ష్మి, నాగమణి, మంజుల, స్వర్ణలత, పరిమళ, శంకరమ్మ, రాధిక, బాలేశ్వరి, వెంకటేశ్వరమ్మ, వమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మద్దిగట్లలో డప్పు కళాకారుడు గడ్డమీది రాంచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు గడ్డమీది రాంచంద్రయ్య సోమవారం ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెల్సుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మృతుడు రాంచంద్రయ్య ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి మృతుడి కుటుంబానికి తన వంతు సహాయంగా రు.ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.

## జాతీయ స్థాయిలో మూడో ర్యాంకులు సాధించిన ఏటిఆర్ హైస్కూల్ విద్యార్థులు



ఎస్ఎన్‌రెడ్డి చేతుల మీదగా అవార్డులు అందుకుంటున్న దృశ్యం

**మహ్మదాబాద్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నిర్వహించినట్లు సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో మహ్మదాబాద్ మండలంలోని ఉన్న ఏటిఆర్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి మహాలక్ష్మి ఏడవ తరగతి సమియా 9వ తరగతి విద్యార్థినిలు జాతీయ స్థాయిలో మూడో ర్యాంకులు సాధించారు. హైదరాబాద్‌లోని అవధాన సరస్వతి పీఠంలో జరిగినటువంటి సన్మాన కార్యక్రమంలో అవధాన అధిపతి మాడుగల నాగఫణి శర్మ, లీడ్ ఇండియా ఫౌండర్ సుదర్శన ఆచార్య, ఎమ్మెల్సీ వాణిదేవి, ప్రైవేట్ విద్యా సంస్థల జాతీయ అధ్యక్షుడు సయ్యద్ శామ్యుల్ హైమద్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు పాపిరెడ్డి, సెమ్స్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, కో కన్వీనర్ ఎస్ఎన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ట్రస్మా మహబూబ్‌నగర్ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌జీ, హరినాథ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌జీ, హరినాథ్‌గౌడ్, ట్రస్మా ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, పరిగి జనరల్ సెక్రెటరీ శేఖర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



బియ్యం, నిత్యావసర సరుకులు అందిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్ర గ్రామ పంచాయతీలోని బుడ్డొనిపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ల పర్వతాలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25వేల కిలోల బియ్యం, 9 రకాల నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కొప్పు వెంకటయ్య, కరుణాకర్‌రెడ్డి, మల్లేష్, నర్సింహ్మ, బాల్‌చంద్రయ్య, బాలరాజు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వెల్దండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామంలో రూ.5లక్షలతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు హరికిషన్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శివరాములు, రఘుమారెడ్డి, నర్సింహ్మ, శోభన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# సోనియా ఆరు సూత్రాల పథకంపై కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### -ప్రచారంలో పాల్గొన్న ఏఐసిసి పరిశీలకుడు, మాజీ ఎంపి మోహన కుమార మంగళం

**భూత్పూర్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల నేపథ్యంలో మూడ్రోజుల క్రితం హైదరాబాద్-రంగారెడ్డిలోని తుక్కుగూడలో ఏఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధి నేతృత్వంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సిడ్లుసి)లో తీసుకున్న ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న ఆరు సూత్రాల పథకాన్ని ప్రజల్లో అవగావ కల్పించేందుకు కాంగ్రెస్ అధిష్టానం నియోజక వర్గాల వారీగా పరిశీలకులతో పాటుగా ఇంచార్జీలను నియమించింది. దేవరకద్ర నియోజకవర్గానికి తమిలనాడు మాజీ ఎంపి, ఏఐసిసి పరిశీలకుడు మోహనకుమార మంగళంను అధ్యక్షురాలు నియమించారు. ఇంచార్జీగా నిమమితుడైన మోహనకుమార మంగళం సోమవారం తొలిసారిగా భూత్పూర్ పట్టణంలోని అమిస్తాపూర్‌లో డీసీసీ మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్, కార్యదర్శి కొండా ప్రశాంత్‌రెడ్డి, మైనార్టీ కార్యదర్శి మొహ్మద్ సాధిక్, పార్టీ మండలాధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సోనియా ప్రకటించిన ఆరు అంశాలను ప్రజల ముందు ఉంచేందుకు ప్రయత్నం చేశారు. అమిస్తాపూర్‌లోని హరిజనవాడ, ఐదు, ఆరో వార్డులలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు సూత్రాలను వివరించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలతో కలిసి నాయకులు సహపంక్తి భోజనం చేశారు. అంతకు ముందు పరిశీలకుడు మోహనకుమార మంగళం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డితో పాటు నాయకులు లిక్కి నవీన్‌గౌడ్, ఎంపిటీసి పద్మ, గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, హరియానాయక్, రాజు, పవన్, సంజీవరెడ్డి, అన్వర్‌పాష, వెంకట్‌నారాయణ, లక్ష్మయ్య, చెన్నారెడ్డిపాల్గొన్నారు.



అమిస్తాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నేతలు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

# గుండెపోటుతో మొల్గర సర్పంచ్ శ్రీనివాసులు మృతి

### సర్పంచ్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



మృతుడు శ్రీనివాసులు (ఫైల్)

**ఉప్పునుంతల, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మండలంలోని మొల్గర గ్రామ సర్పంచ్ ఉల్పర శ్రీనివాసులు (45) సోమవారం మధ్యాహ్నం సమయంలో తన వ్యవసాయ పొలంలో గుండెపోటుతో మృతి చెందాడు. వినాయక చవితి పండగ పర్వదినం కావడంతో మధ్యాహ్నా సమయంలో తన వ్యవసాయ పొలంలో గుండెపోటుతో మృతి చెందాడు. వినాయక చవితి పండగ పర్వ దినం కావడంతో మధ్యాహ్నాం 2.35 గం.ల సమయంలో తన పశువులకు త్రాగునీరు తాపడానికి వెళ్లారు. అంతలోనే తనకు ఛాతిలో నొప్పి వస్తుందని మృతుని కుమారునికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే మృ తుని కుమారుడు సంఘటన స్థలం వద్దకు వెళ్లగానే పశువుల వద్దనే కుప్ప కూలి మృతి చెంది ఉన్నాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ మంగళవారం మొల్గర గ్రామానికి చేరుకున్నారు. సర్పంచ్ శ్రీనివాసులు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి తానుబిఆర్ఎస్ పార్టీకిఅండగా ఉంటుందని వారికి ధైర్యం కల్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో మృతుని పార్థీవ దేహాన్ని మోసారు. విశేష జన వాహిని మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ పార్టీకోసం నిరంతరం తపిం చే గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు చనిపోవడం దురదృష్టకరమని పార్టీలకి తీరని లోటని అన్నారు. ఆయనతో పాటు డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, సర్పంచ్‌లసంఘంమండలాధ్యక్షుడుబాలునాయక్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు...**

మొలగర గ్రామ సర్పంచ్ ఉల్పర శ్రీనివాసులు మృతి చెందడంతో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.వంశీకృష్ణ, బిజెపి తాలూకా నాయకులు దేవని సతీష్‌మాదిగ మృతదేహానికి నివాళులర్పించారు. వారితో పాటు అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దాపూర్ మాజీ సర్పంచ్ వేముల నరసింహారావుతో పాటు పలువురు నివాళులర్పించారు.



సర్పంచ్ శ్రీనివాసులు పార్థీవ దేహాన్ని మోస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

**మొల్గరలో అలుముకున్న విషాద ఛాయలు:** అందరితో కలిసిమెలిసి ఉంటూ ఆప్యాయతతో పలకరించే తమ గ్రామ సర్పంచ్ ఉల్పర శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందినట్లు తెలియడంతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. వినాయక చవితి పండగ పర్వదినం కావడంతో ప్రజలు పండగ పనులలోనిమగ్నమై ఉన్న సమయంలో ఒక్కసారిగా ఇలాంటి సమాచారం అందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సోమ, మంగళవారాల్లో గ్రామంలో ఎవ్వరు ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్ర, అంత్యక్రియలు జరిగేంత వరకు వారివారి ఇళ్ల వద్దనే ప్రజలు ఉన్నారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు శోకసంద్రంలో మునిగారు. తమ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు కడసారి చూపువరకు ప్రజలు అక్కడే ఉండిపోయారు. అశేష జనవాహిని మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు, అభిమానులు, కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# పార్లమెంటులో మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

### ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ గణేష్, ఎంఎస్ఎఫ్ మండల కన్వీనర్ కురుమయ్య

**వీపనగండ్ల, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎం.ఎస్.పి వీపనగండ్ల మండల ఇంచార్జ్ మీసాల సహదేవుడు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గడ్డమీది కురుమయ్య మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ మీసాల గణేష్ మాదిగ, మండల కన్వీనర్ గడ్డ మీద కురుమయ్య మాదిగ మాట్లాడుతూ.. మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బిజెపి ఇచ్చిన హామీనే అమలు చేయాలి. ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఏ కులానికి ఏ మతానికి నష్టం జరగదని అన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అందరూ ఉన్నప్పటికీ కేవలం బిజెపి చిత్త శుద్ధి చూపకపోవడం వల్లే ఆలస్యం అవుతుందని అన్నారు. సాక్షాతూ ప్రధానమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటికీ వర్గీకరణ జరగకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. దేశంలో ఎవరు అడగని సమస్య లను పరిష్కారం చేస్తున్న బిజెపి మాదిగలు 30ఏళ్ళుగా కోరుతున్న ఎస్సీ వర్గీకరణను ఎందుకు పరిష్కారం చేయటం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా చేయటం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బిజెపి రాజకీయంగా భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. మాదిగలకు ఎన్ని హామీలు ఇచ్చారో ఎన్ని మాటలు చెప్పారో ఎన్ని సార్లు మేనిఫెస్టోలలో పెట్టారో, ఎంతమంది బిజెపి రాజకీయ నాయకులు మాట్లాడారో అన్ని వర్గాల ప్రజ లు బిజెపికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. బిజెపి మోసం చేస్తుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మౌనంగా ఉండడం సిగ్గుచేటని అన్నారు. వర్గీకరణ గురించి ఆగదని స్పష్టం చేశారు. ఈ నెల 18 నుండి ప్రారంభ మైన రిలే నిరాహార దీక్షలు 22వ తారీకు వరకు జరుగుతాయని తరువాత రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణ ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల పెద్దరాముడు మాదిగ, మీసాలశ్రీను మాదిగ, తప్పెట గంగన్న మాదిగ, తోల్లు శీను మాదిగ, గడ్డ మీది నాగేంద్రం మండల కోకన్వీనర్ బండారి విష్ణు మాదిగ, గ్రామ అధ్యక్షులు ములకపల్లి నాగరాజు మాదిగ పాల్గొన్నారు.



వీపనగండ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార చేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు



## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భరత్‌కుమార్

**మక్తల్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో మక్తల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడిల నిరవధిక సమ్మె 9వరోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు, హెల్పర్లు, మిని వర్కర్లు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు చెల్లించాలని, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలని అంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాని అన్నారు. రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందురాజ్, ఏఐటియుసి జిల్లాకమిటి మెంబర్ టి. నరసింహ, అంగన్‌వాడి యూనియన్ నాయకులు ఎస్.మంజుల, డి. విజయలక్ష్మి, మద్దతుగా సమాచార హక్కు చట్టం జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇంఛార్జి సయ్యద్ స్మైల్, అంగన్‌వాడిటీచర్లు గిరిజ, సుకన్య, సురేఖ, వాణి, సునిత, రాజేశ్వరి, బసవలింగమ్, రాధిక, ఉమాదేవి, వెంకటమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భరత్‌కుమార్

## విద్యుదాఘాతానికి కూలీ మృతి



విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన వెంకట్‌రాముడు

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** విద్యుదాఘాతానికి రోజు వారి కూలీ మృతి చెందిన సంఘటన భూత్పూర్ మండలం ఎల్కిచెర్ల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం మద్దిగట్ల గ్రామానికి చెందిన మాదిగ వెంకట్‌రాముడు(49) సోమవారం ఎల్కిచర్ల గ్రామం పల్లె సుధాకర్‌రెడ్డి ఇంటి నిర్మాణం పనులకు గ్రానైట్ బండలు వేసేందుకు మేస్త్రీ నాగార్జున పిలువగా వెళ్లి ప్రమాదవశాత్తు ఇంటిపై నున్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య మాదిగ వెంకట లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత: కేసు నమోదు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బండర్‌పల్లి గ్రామ సమీపంలో గల ఊకచెట్టు వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మరికల్ మండల కేంద్రానికి చెందిన సీమ శ్యామ్‌కు చెందిన రెండు ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**ధరూర్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగల నరసింహులు, బుడగల రామకృష్ణ, చిన్నబాబు, లక్ష్మయ్య, గట్టు తిరుమలేష్, చిన్నబావి రంగన్న వీరితో పాటు మరికొంత మంది ఆ పార్టీలకు గుడ్‌బై చెప్పి నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచుటకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగు ఆంజనేయులు, చిన్నబావి మల్దకల్, మజున్, హెచ్ చిన్న నరసన్న, హెచ్‌చిన్న, గోవిందు, నడిపి నరసన్న, బద్రి నాగప్ప, కొండన్న, నరసింహులు, మౌలన్న, కురవ బొంబాయి మునెప్ప, కురువ మల్లన్న వీరితో పాటు 50 మందికిపైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అన్నివర్గాలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకుని కాపడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలో, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఈ9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగస్వామి పాల్గొన్నారు.

## ఓటరు లిస్టులో అవకతలను సవరించండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 30 పోలింగ్ బూతులలో చనిపోయిన వ్యక్తులు, డబుల్ ఓటర్లు, వివాహం జరిగిన మహిళలను తీసివేసి అవకతలను సవరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి తహసిల్దార్ లక్ష్మీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ యాదవ్‌మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల, కొత్తగా వివాహం చేసుకున్న మహిళల ఆయా గ్రామాలలో పోలింగ్ బూత్ లలో ఓటరు నమోదు చేయాలన్నారు. బిఎల్‌వోలు అంగన్వాడి టీచర్లు సమ్మెలో ఉన్నందున అనుకున్న పద్ధతిలో ఓటరు నమోదు కార్యక్రమం జరగడం లేదని మరోసారి ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటరు లిస్టులో అవకతవకలు లేకుండా సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలపల్లి మన్యం, మండల కార్యదర్శివెంకట్రామిరెడ్డిరాంపురం గ్రామఅధ్యక్షుడు సహాదేవుడు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఛైర్మన్ గట్టు యాదవ్

**వనపర్తి క్రైం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏ.వి.ఓ.పి.ఏ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపుగా 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బుచ్చు రాము, కలకొండ శ్రీనివాసులు, కార్యదర్శి లగిశెట్టి రవికుమార్, ఆర్థిక కార్యదర్శి సంబు వెంకటరమణ, అధ్యక్షులు లగిశెట్టిశ్రీనివాసులు, జోన్ సెక్రటరీ సంబు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ తిరుమల్, పట్టణ ఆర్యవైశ్యసంగం అధ్యక్షులు గోనూర్ యాదగిరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ దాచా లక్ష్మీనారాచణ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన



టీబీ రోగులకు పోషకాహారం అందజేస్తున్న అధికారులు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** ఆయుష్ మాన్ భవ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఆసుపత్రిలోని టీబీ విభాగంలో మంగళవారం వైద్యాధికారులు క్షయ వ్యాది పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా టీబీ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ జిల్లా ఇమ్యూనిజషన్ డాక్టర్ పరిమళ క్షయ వ్యాధి బారిన వారికి ఆరోగ్య సలహాలు, సూజనలు చేశారు. అనంతరం టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకహారం కింద కోడి గుడ్లు, కంది పప్పు బియ్యం నూనె, ప్రోటీన్స్ పవడర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సీడీ కోఆర్డినేటర్ సాయిరెడ్డి మహేష్, టీబీ కోర్డినేటర్ జోషి, సూపర్‌వౌసర్‌లు ప్రవీణ్, రత్నయ్య, జయప్రద, ఎల్టీ ప్రశాంతి టీబీ రోగులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు

**భూత్పూర్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐదోవార్డుకు చెందిన మాజీ ఎంపిటీసీ ఇంతియాజ్ జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఐదోవార్డు కమిటీ అధ్యక్షుడు మూస బాలస్వామి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ ఎంపిటీసీ ఇంతియాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మూస బాలస్వామి